# వైరం

భాస్కర్ కొండ్రెడ్డి



**కవిత:** వైరం

**రచన:** భాస్కర్ కొండ్రెడ్డి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: ఫిబ్రవరి 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=1717

©Author.

**What can you do with this document?**
Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use
**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# వైరం

1

తెలియని దాన్ని గురించి తెలుసుకుందామనుకుంటాను

తెలుసుకునే కొద్ది, నెట్టబడుతున్నాను,

మరింత తెలియనితనంలోకి

2

ఎక్కడెక్కడ మనం, మనకి

కొత్తగా పరిచయమవుతామో,

అప్పుడప్పుడల్లాప్రవహిస్తుంటుంది,

కాస్తంత ప్రేమో,

మరికొంత కోపమో, చెప్పలేనంత విషాదమో,

ఎప్పుడన్నా, ఓ చిన్న సంతోషమో...

3

ఇలాంటి ఓ చోట్లల్లో,

అలాంటి ఓ సమయాలల్లో,

సౌకర్యవంతమైన ఓ ప్రణాళిక కావాలి,

నీకు బాధుండకూడదు, నాకు కూడదు.

పని మాత్రం అలా జరిగిపోవాలి,

బుర్రలమీదొట్టు, ఒప్పుకో మరి.

ఓ సంధి సయొద్ద రాయబారానికి,

ప్చ్, నాకు తెలుసిక,  ఘర్షణే అనునిత్యం.

4

మనం నిజంగా ఏ మనిషిని మార్చలేం,

కనీసం మనల్నికూడా.

ఒక్కోక్క దుఃఖవాహిక గుండా

పయనిస్తున్నప్పుడెప్పుడన్నా,

శుభ్రపరచబడతాం, ఓ నాలుగు అశ్రువులచేత,

అది కూడా చాలాసార్లు మనకే తెలియనంత సహజంగా.



5

నన్ను నేను ప్రేమగా హత్తుకోవడానికి,

నాలోకి నేను ప్రవహించడానికి,

బహుశా,  ఈ జీవితం అంగీకరించదేమో

ఎదురుచూడాలి, మరో ప్రయత్నానికి.

— భాస్కర్ కొండ్రెడ్డి

(http://bhaskar321.blogspot.in/)

For Latest Telugu Books - Visit now:

Kinige.com